తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
బుధవారం
10 సెప్టెంబర్ 2025
Follow :





## ఉద్యమమే ఊపిరిగా జీవించిన
# ప్రజాకవి కాళోజీ

**మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల వసతిగృహం ప్రిన్సిపల్ మెగావత్ నరేష్**

**తాండూరు సెప్టెంబర్ 9(జనంసాక్షి) :** ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజీ అని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల వసతిగృహం ప్రిన్సిపల్ మెగావత్ నరేష్ పేర్కొన్నారు. మంగళవారం ప్రజాకవి స్వర్గీయ కాళోజీ జయంతి సందర్భంగా యాలాల మండల పరిధిలోని మహాత్మ జ్యోతిబాపూలే వసతిగృహంలో తెలంగాణ భాషా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాళోజీ నారాయణరావు 111 వ జయంతి సందర్భంగా అయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల వసతిగృహం ప్రిన్సిపల్ మెగావత్ నరేష్ మాట్లాడుతూ తెలుగు దినోత్సవం సందర్భం గా ,తెలుగు గొప్ప తనని విద్యార్థులకు వివరించారు. కాళోజి, పుట్టుక, చావులు కాకుండా బతుకంతా తెలంగాణ కిచ్చిన మహనీయుడన్నారు.కాళోజీ జన్మదినాన్ని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా చేసి గౌరవించిందన్నారు. ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని అయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఏటీపీ సురేష్, డి డబ్ల్య కృష్ణ ఉపాధ్యాయులు ఉస్మాన్, రాజిరెడ్డి,మహేష్, చంద్ర శేఖర్,రాఘవేందర్, ఫర్జానా ప్రేమ స్వరూప, స్వప్న, గీత రాణి,సంధ్య, బసంత్, షరీఫ్, శిరీష , అంబినాథ్, కర్రిథీ పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన టౌన్‌ప్లానింగ్ అధికారిణి

## ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరించేందుకు రూ.10 లక్షలు డిమాండ్

### రూ.4 లక్షలు తీసుకుంటుండగా పట్టివేత




రంగారెడ్డి జిల్లా నార్సింగి మున్సిపాలిటీ టౌన్‌ప్లానింగ్ అధికారి మణిహారిక లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికారు. ఓ వ్యక్తికి చెందిన స్థలం ఎల్ఆర్ఎస్ క్లియరెన్స్ కోసం రూ.10లక్షలు డిమాండ్ చేసిన ఆమె.. మంగళవారం రూ.4లక్షలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిరేవుల గ్రామ పరిధిలోని ఓ స్థలం విషయంలో ఎల్ఆర్ఎస్ క్లియరెన్స్ చేయాలంటూ వినోద్‌కుమార్ వారం క్రితం.. నార్సింగి మున్సిపాలిటీ కార్యాలయంలో టౌన్‌ప్లానింగ్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న మణిహారికను విన్నవించాడు. అందుకు రూ.10 లక్షలు ఖర్చవుతుందని మణిహారిక తెలిపారు. అంత పెద్దమొత్తం ఇచ్చుకోలేనని వినోద్‌కుమార్ చెప్పడంతో రూ.5 లక్షలకు ఒప్పందం కుదిరింది.

➤ మెయిన్‌లో..

## ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

- పంట సాగుపై రైతులకు అవగాహన సదస్సు..
- ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీని రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- రంగారెడ్డి జిల్లా ఉద్యాన అధికారి సురేష్ బాబు

➤ మెయిన్‌లో..

## జియాగూడ స్లాటర్ హౌజ్ ఆధునికీకరణ

- పనులను సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలి
- తనిఖీ సందర్భంగా జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఆదేశం



**హైదరాబాద్, సెప్టెంబర్ 9 (జనం సాక్షి):** జియాగూడ స్లాటర్ హౌజ్ ఆధునికీకరణ పనులను సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలనీ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ప్రాజెక్ట్స్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం జిహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ మంగళవారం కార్వాన్ సర్కిల్‌లోని జియాగూడ కమేళా స్లాటర్ హౌస్‌ను ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, చీఫ్ ఇంజనీర్ (మెయింటెనెన్స్) సహదేవ్ రత్నాకర్, చీఫ్ వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ అబ్దుల్ వకీల్ లతో కలసి తనిఖీ చేశారు.స్లాటర్ హౌస్ ఆధునికీకరణ కు ఇప్పటికే ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినందున త్వరగా టెండర్లను పిలిచి పనులను త్వరగా ప్రారంభం అయ్యేలా చూడాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు . ప్రమాణాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల ఉండేలా చూడాలని కమిషనర్ ప్రాజెక్టు ఇంజినీర్లకు ఆదేశించారు. పరిశుభ్రత ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ ప్రజారోగ్య రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రాంగణంలో పేరుకుపోయిన చెత్త, నిర్మాణ వ్యర్థాలు తక్షణమే తొలగించాలని, శుభ్రమైన వాతావరణం ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.



## సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేత

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 9 (జనం సాక్షి) :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపూర్ టౌన్షిప్, వెంకటేశ్వర కాలనీ రోడ్లు, ఇతర మౌలిక వసతుల సమస్యలు తీర్చాలని ఆల్ కాలనీస్ ఫెడరేషన్ అధ్యక్షుడు వంశీ అతర్వా కమిటీ సభ్యులతో కలిసి కమిషనర్ ప్రదీప్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న రోడ్డు మరమ్మతులు కొత్త రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని లేఖలో అభ్యర్థించారు. కనెక్టింగ్ రోడ్డు 13 డెడ్ ఎండ్ నుండి బీఆర్సి వరకు ఉన్న రోడ్డు పనులు, అల్కాపూర్ టౌన్‌షిప్ కోసం కమ్యూనిటీ హాల్ , హుడా కాలనీలో ఉన్న కమ్యూనిటీ హాల్ యొక్క రెండవ అంతస్తు నిర్మాణాం,వెంకటేశ్వర కాలనీ రోడ్డు పనులు అసంపూర్తిగా ఉన్న రోడ్డును పూర్తి చేయాలని, ట్రాఫిక్ భద్రత ట్రాఫిక్ సజావుగా సాగడానికి, ప్రజా భద్రత కోసం ఎల్లమ్మ ఆలయం దగ్గర ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు తదితరర సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మణికొండ మునిసిపాలిటీ మేనేజర్ శ్రీధర్ , అతర్వా ప్రధాన కార్యదర్శి ఫెడరేషన్ ఈసీ సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు.

## నవీన ఆదర్శ పాఠశాలలో ఘనంగా కాళోజీ నారాయణ జయంతి వేడుకలు

**కొడంగల్, సెప్టెంబర్ 9 (జనం సాక్షి):** కాళోజీ ప్రజల కోసం అంకితమై జీవించిన మహనీయుడు అని వారి అడుగుజాడలో నేటి యువత నడుచుకోవాలని ప్రిన్సిపాల్ నరేష్ రాజు పేర్కొన్నారు.కొడంగల్ పట్టణ కేంద్రంలో నవీన ఆదర్శ పాఠశాలలో ప్రముఖ తెలంగాణ కవి,స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులు కాళోజీ జీవిత విశేషాలు, ఆయన రచనలు మరియు తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్రపై వ్యాస సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.



## రైతులు సాగు చేసిన పంటల వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి

- ఏడిఏ శంకర్ రాథోడ్
- మెట్లకుంటలో పంట పొలాల పరిశీలన



బొంరాస్ పేట,సెప్టెంబర్ 9 (జనంసాక్షి): కొడంగల్ ఏడిఏ శంకర్ రాథోడ్ మంగళవారం బొంరాస్ పేట మండలం మెట్లకుంట గ్రామంలోని పంట పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వానాకాలం సాగుచేసిన పంటల వివరాలను తప్పనిసరిగా నమోదు చేసు కోవాలని కోరారు. పంటల నమోదు ఆధారంగానే ప్రభుత్వం పంటలను కొనుగోలు చేయడం నష్టపరిహారం రైతు భరోసా వంటి పథకాలకు లబ్ధి పొందేందుకు వీలుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓలు పవన్, జగ దీశ్వర్ రెడ్డి తదితరులున్నారు.

## రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులుగా కొల్లి మాధవి



నిజాంపేట్ సెప్టెంబర్ 9 (జనంసాక్షి): భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా కొల్లి మాధవి నియమితులైన సందర్భంగా మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు మాజీ బహదూర్‌పల్లి సర్పంచ్ కొమ్మ మంగమ్మ మంగళ వారం బాచుపల్లి లోని మాధవి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపి ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొమ్మ మంగమ్మ మాట్లాడుతూ.. మాధవి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవు లను అధిష్టించి పార్టీ కార్యకర్తలకు, సామాన్య ప్రజలకు ఆమె సేవలందించే విధంగా పాటుపడాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు.

## కాళోజీ నారాయణరావు ఆశయాలను నేటి తరం యువత ఆదర్శంగా తీసుకోవాలి

- మండల విద్యాధికారి హరిలాల్



బొంరాస్ పేట,సెప్టెంబర్ 9 (జనంసాక్షి): కాళోజీ నారాయణరావు ఆశ యాలను నేటితరం యువత ఆదర్శంగా తీసుకోవాలని మండల విద్యాధికారి హరిలాల్ అన్నారు.మంగళవారం స్థానిక జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పా టు చేసిన కాళోజీ నారాయణరావు జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతి థిగా హాజరై పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధనకు కాళోజీ ఉద్యమస్ఫూర్తిని నింపారని, ఆ యన రచనలు సమాజంలో చైతన్యం తీసుకొచ్చాయన్నారు.ఈ కార్యక్ర మం లో జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు మర్పల్లి కి మాజీ ఎమ్మెల్యే ఆనంద్ రాక



మర్పల్లి సెప్టెంబర్ 09 (జనంసాక్షి): నేడు మర్పల్లి మండల కేంద్రానికి మాజీ ఎమ్మెల్యే, వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్ వస్తున్నారని మర్పల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి మంగళవారం తెలిపారు. మండల కేంద్రం లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభిస్తారు. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రారంభానికి మండలంలోని పార్టీ నాయకు లు, కార్యకర్తలు, మాజీ జడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ వైస్ ఎంపీపీ లు, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, పార్టీ అభిమానులు తప్పనిసరిగా హాజీలు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# "తెలుగు భాషా పరిరక్షణకు కాళోజి స్ఫూర్తి"

- కవయిత్రి మొల్ల కళావేదిక ఫౌండర్ అధ్యక్షులు కే.వి.యం వెంకట్.



తాండూరు సెప్టెంబర్ 9(జనంసాక్షి): తెలుగు భాషా పరిరక్షణకు కాళోజీ స్ఫూర్తిదాయకమని కవయిత్రి మొల్ల కళావేదిక ఫౌండర్ అధ్యక్షులు కే.వి.యం వెంకట్ అన్నారు. మంగళవారం పెద్దేముల్ బాలికల జడ్.పి.హెచ్.ఎస్ పాఠశా లలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు స్థానిక జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ ఉన్న త పాఠశాలలో కాళోజి జయంతి పురస్కరించు కొని తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కవయిత్రి మొల్ల కళావేదిక ఫౌండర్ అధ్యక్షులు బాలల మాస పత్రిక మొలక స్పెషల్ కరస్పాండెంట్ కే.వి.యం వెంకట్ తో పాటు జిహెచ్ ఎం అక్క మహా దేవి ఉపాధ్యాయులుపాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ కాళోజి నారాయ ణరావు కేవలం కవి మాత్రమే కాదు, ప్రజాకవి, స్వాతంత్ర్య సమరయోధుడు, సమాజ మార్పు కోసం కలం పట్టిన మహోన్నత వ్యక్తి. ఆయన తెలుగు భాషకు, సంస్కృతికి చేసిన సేవలు అపారమైనవి. యువత ఆయన స్ఫూర్తిని అనుసరించి మాతృభాషకు ప్రాధాన్యతనివ్వాలని అన్నారు.తెలుగు భాష మన ఆత్మ, మన సంస్కృతి. ఇలాంటి వేడుకలు భాషా గొప్పతనాన్ని తెలియజేసే వేదికలు కావాలన్నారు.తెలుగు భాషా కోసం కృషి చేస్తున్న మహిళా ఉపాధ్యా యులని, కవులని తాండూరు కవయిత్రి మొల్ల కళావేదిక తరపున మొల్ల సాహిత్య పురస్కారం ప్రతి సంవత్సరం మొల్ల జయంతి13న ఆనవాయితీగా అందిస్తున్నట్లు తెలిపారు .విద్యార్థులు భవిష్యత్తులో భాషా పరిరక్షకులుగా ఎదగాలని పిలుపునిచ్చారు.బాల్య దశలోనే తెలుగుపై మమకారం ప్రకృతిపై ప్రేమ పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత అవగాహన పెంచుకోవా లన్నారు.మొలక బుక్ ను చదవండి మొక్కల్ని నాటాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎం అక్కమహాదేవి ,అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు ,ఉపాధ్యాయులు పైముదబేగం, శకుంతల, యశోదర, విజయలక్ష్మి ,బుజ్జమ్మ, మాయాదేవి ,అలవేలమ్మ భాగ్యలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.తెలుగు భాషపై తమ అభిమానంవ్యక్తం చేశారు. చివరగా సాంస్కృతిక ప్రదర్శనలతో వేడుకలు మరింత హర్షోల్లాసంగా కొనసా గాయి. పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం 5 సెప్టెంబర్ ఉపాధ్యా య దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులు ఉపాధ్యాయులని ఘనంగా శాలువా పూలమాలవేసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యురాలు అక్కమహాదేవి పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయులని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులోఉన్నతంగా రాణించి గ్రామానికి పాఠశాలకు తల్లిదండ్రుల కు దేశానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు తెలిపారు.

# జర్నలిస్టుల సంక్షేమమే యూనియన్ ధ్యేయం

- టియు డబ్ల్యూ జె యూనియన్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు



శామీర్ పేట్ (జనంసాక్షి): జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి యూనియన్ ఎల్లప్పుడూ పోరాటం చేస్తుందని టీయూడబ్ల్యూజే మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులు జి.బాల్ రాజ్, ప్రధాన కార్యదర్శి జి.వెంకట్ రాంరెడ్డిలు అన్నారు. శామీర్ పేట ప్రెస్ క్లబ్ లో మంగళవారం జరిగిన టీయూడబ్ల్యూజే సభ్యత్వ నమోదు కార్య క్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు 21 మంది పూర్తి చేసిన సభ్యత్వ నమోదు ఫారంలను వారు స్వీకరించారు. యూనియన్ లో సభ్యత్వ నమోదు చేసుకున్న సభ్యులకు ఐడి కార్డు, జిల్లా డైరీ, భావస్వేచ్ఛ మాస పత్రిక అందజేయడం జరుగుతుందని తెలి పారు. అర్హులైన పాత్రికేయులకు అక్రిడియేషన్ కార్డులు, విలేకరుల కుటుం బాలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని వారు చెప్పారు.ఈ కార్యక్ర మంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వాసలమర్రి నర్సింహా రావు, సింగిరెడ్డి వెంక టరెడ్డి, జిల్లా నాయకులు దేశం కృష్ణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు క్యాతం రవి, మాజీ అధ్యక్షులు ఆర్.భూపాల్, ప్రధాన కార్యదర్శి బత్తుల ప్రభాకర్ యాదవ్, ఉపాధ్యక్షులు మంచాల శేఖర్, సింగం పవన్ కుమార్, కార్యవర్గ సభ్యులు శ్రీహరి, రవీందర్ గౌడ్, మేడి చిన్న, శ్రవణ్ కుమార్, సభ్యులు రవి గౌడ్, శ్రీనివాస్, బాలకృష్ణ, పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యమే ప్రధమ ధ్యేయం

- పరిశుభ్ర సమాజం కోసం రిక్షాల పంపిణీ చేసిన
- కొప్పుల నర్సింహ్మా రెడ్డి

హయత్ నగర్, సెప్టెంబర్ 09 (జనంసాక్షి): మన్సూరాబాద్ డివిజన్‌లో పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి కాస్మోపాలిటన్ కాలనీలో శానిటేషన్ సిబ్బందికి చెత్త సేకరణ రిక్షాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్-స్వచ్ఛ హైదరాబాద్ లక్ష్యాన్ని నెరవేర్చే క్రమంలో శానిటేషన్ సిబ్బందికి అవసరమైన పరికరాలు, వనరు లు అందించడం అత్యంత కీలకమని వారు పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం, కాలనీల పరిశుభ్రత కోసం రోజూ కష్టపడుతున్న సిబ్బందికి ఇలాంటి సౌక ర్యాలు అందించడం ద్వారా వారి పనితీరు మరింత మెరుగుపడుతుందని వారు అన్నారు.ప్రజలు కూడా పరిశుభ్రత పట్ల మరింత చైతన్యం తో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాని టేషన్ డి ఈ నీలిమ, జవాన్ శ్రీనివాసరావు, ఎస్ఎఫ్ఏలు, పాల్గొన్నారు.



## బుయ్యని సరళారెడ్డి మహిళ సమాజానికి స్ఫూర్తిదాయకం

- పట్టణ మహిళా అధ్యక్షురాలు గాజుల మాధవి



తాండూరు సెప్టెంబర్ 9(జనంసాక్షి): ఆర్పి ఓఎల్ ఎండి బు య్యని సరళారెడ్డి మ హిళ సమాజానికి స్ఫూర్తిదాయకమని పట్టణ మహిళా అధ్య క్షురాలు గాజుల మాధవి అన్నారు. బిజినెస్ ఎక్స లెన్స్ అవార్డు అందుకున్న బుయ్యని సరళ శ్రీనివాస్ రెడ్డిని మంగళవారం వారి నివాసంలో తాండూరు పట్టణ మహిళా అధ్యక్షురాలు గాజుల మాధవి మరియు హర్షియా సుమలత జయశ్రీ లు సన్మానించారు. ఆర్పీఓఎల్ ఎండి బుయ్యని సరళా రెడ్డి ఇటీవల హైదరాబాద్ లో ఓ ప్రైవేటు సంస్థ నిర్వహి ంచిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా తెలుగు రాష్ట్రా ల్లోనే బెస్ట్ ఎక్సలెన్స్ బిజినెస్ -2025 అవార్డును అందుకున్న విషయం తెలిసి ందే.ఈ సందర్భంగా పట్టణ మహిళా అధ్యక్షురాలు గాజుల మాధవి మాట్లాడుతూ అందరి మహిళలకు ఆదర్శంగా నిలిచి ఇలాంటి అవార్డులు మరెన్నో పొందాలని కోరారు, పట్టుదల ఉంటే ఎన్నో విజయాలు సొంతం అవుతాయని వెల్లడిం చారు.కృషితో మహిళలు ఏ రంగాల్లో అయినా రాణించగలుగుతారని సరళారెడ్డి మహిళ సమాజానికి స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు.

# చేవెళ్ల ఏబివిపి శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు భిక్షాటన విద్యార్థులకు

- ఫీజు రీఎంబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయాలి
- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్



**చేవెళ్ల, సెప్టెంబర్ 09 (జనంసాక్షి):** విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్ తెలిపారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చేవెళ్ల నగరశాఖ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో భిక్షాటన కార్యక్రమంనిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలలో చదివే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకపోవడంతో పేద మధ్యతరగతి విద్యార్థులు డిగ్రీ తర్వాత పై చదువులకు వెళ్లాలంటే వారి సర్టిఫికెట్ ఎంతో అవసరమని, కళాశాలల చుట్టూ తిరుగుతూ విద్యార్థులు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఓవైపు రాష్ట్రంలో రైతులకు యూరియా లేక ఇబ్బందులు పడుతుంటే విద్యార్థులకు స్కాలర్షిప్స్ రాక వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో విద్యార్థులకు స్కాలర్షిప్పు, ఫీజు రీయింబర్స్మెంట్ ఇస్తానని మాయమాటలు చెప్పి ఇప్పుడు గద్దెక్కినంక విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు. ఇకనైనా విద్యార్థుల మీద మీ నిర్లక్ష్యాన్ని వీడి వెంటనే ప్రభుత్వం ఫీజు రీఎంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున నిరసన తెలుపుతూ మరో తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల నగర కార్యదర్శి హారిక, శ్రావణి, మానస, హారిక, భరత్, శివ, ప్రణవ్, వివేకానంద, హరికృష్ణ, హరికృష్ణ, ప్రశాంత్, ఆకాష్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ అధికారులతో కురుమ బస్తిలో పర్యటించిన

– కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, సెప్టెంబర్ 09 (జనంసాక్షి):** బస్తీ వాసుల విజ్ఞప్తి మేరకు హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి విద్యుత్ శాఖ అధికారులతో కలిసి కురుమ బస్తిలో పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీ వాసులు బస్తీలో త్రి-ఫేస్ కరెంట్ లేనందువల్ల తరచూ ఎలక్ట్రానిక్ పరికరాలు రిపేర్ అవడం జరుగుతుందని బస్తీ వాసులు వివరించడం తో కార్పొరేటర్ స్పందించి వెంటనే కురుమ బస్తీలో త్రీ-ఫేస్ కరెంట్ ఏర్పాటు చేసే విధంగా ప్రణాళిక రూపొందించాలని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో విద్యుత్ శాఖ అధికారులు డి ఈ పున్న నాయక్, ఏ ఈ కదిర్ అలీ, శానిటేషన్ జవాన్ రామ్ చందర్, బిజెపి నాయకులు వస్పరి వెంకటేష్, ఎర్ర శ్రీకాంత్, సురేష్, తిరుమలేష్, యశ్వంత్, బస్తీ వాసులు, పాల్గొన్నారు.

## యాలాల పోలీస్టేషన్ ఎస్ ఐగా విఠల్ రెడ్డి




**తాండూరు సెప్టెంబర్ 9(జనంసాక్షి):** యాలాల మండల పోలీస్టేషన్ ఎస్ ఐగా విఠల్ రెడ్డి నియామకం అయ్యారు. మంగళవారం ఆయన పోలీస్టేషన్ లో బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్ఐ గిరిని బదిలీ చేశారు. దీంతో ఆయన స్థానం లో ఎస్ ఐగా విఠల్ రెడ్డిని నియమించారు.బాధ్యతలు స్వీకరించిన విఠల్ రెడ్డి గతంలో ఇదే పోలీస్టేషన్‌లో ఎస్ఐగా పనిచేశారు. ఆయన మరోసారి యాలాల ఎస్ఐగా బాధ్య తలు చేపట్టారు. బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్ఐ విఠల్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు.



**నిజాంపేట్ సెప్టెంబర్ 9(జనంసాక్షి):** ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా మంగళ వారం దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.వేంకటేశ్వర నాయక్ కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళోజీ సేవల ను, ఆయన రచనల ప్రాముఖ్యతను ఈ సందర్భంగా కమిషనర్ గుర్తు చేశారు . తెలంగాణ భాష, సంస్కృతి కోసం కాళోజీ చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇండస్ వ్యాలీ పాఠశాలలో కాళోజి జయంతి వేడుకలు



**కొడంగల్ ,సెప్టెంబర్ 09 (జనంసాక్షి):** ఇండస్ వ్యాలీ పాఠశాలలో కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పాలమూర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ భాషను, యాసలోని మాధుర్యాన్ని, తనకున్న అభిరుచిని విద్యార్థులతో పంచుకున్నారు. తెలంగాణ రాజకీయ, సామాజిక చైతన్య స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనం కాళోజి నారాయణరావు అని అన్నారు. తన సాహిత్యంతో, మన ప్రాంత అస్తిత్వాన్ని తట్టిలేపిన ప్రజాకవి అని, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతిని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 9న తెలంగాణ భాషా దినోత్సవం జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వాతి, సంధ్య, మమత , వరలక్ష్మి, మమత, ఐశ్వర్య, భవాని,రేణుకాదేవి, రాములు, కేశవులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరూపయోగంగా నీటి తోట్లు



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 9 (జనంసాక్షి):** మంచాల మండలం దాద్ పల్లి గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా పశువుల తొట్టిలు నిరుపయోగంగా ఉంది. మరొక పశువుల తొట్టి పగిలిపోగా మరమ్మతులకు కూడా నోచుకోలేదు. రెండు నీతి తొట్టిలు వినియోగంలో లేకపోవడంతో గ్రామంలో ఉన్న మూగజీవాలకు తాగడానికి నీరు లేక పశువులు గొంతేండి పోతున్నాయి. పశువులకు కనీస అవసరమైన నీటి తొట్టెలు వినియోగంలో లేకపోవడం అధికారుల అలసత్వానికి నిదర్శనమని గ్రామస్థులు వాపోతున్నారు. ఇకనైనా అధికారులు మేల్కొని నీటి తొట్టెలను సిద్ధం చేయాల్సిందిగా కోరుతున్నారు.

## ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన హెయిర్ ట్రాన్స్ ప్లాంట్ థెరపీ

**ఖైరతాబాద్, సెప్టెంబర్ 09 (జనంసాక్షి) :** జుట్టు పునరుద్ధరణలో కొత్త యుగానికి నాంది పలుకు తూ, భారతీయులు అభివృద్ధి చేసిన క్యూఆర్ '678 నియో ఫార్ములేషన్ ప్రపంచ వ్యాప్తంగా క్లినిక ల్ గా రుజువైందని ఆ సంస్థ ప్రతినిధులు మంగళ వారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జర్నల్ ఆఫ్ కాస్మెటిక్ అండ్ లేజర్ థెరపీలో ప్రచురితమైన ఈ గ్లోబల్ అధ్యయనం ప్రకారం, సాంప్రదాయ హెయిర్ ట్రాన్స్ ప్లాంట్ పద్ధ తుల కంటే 43 శాతం మెరుగైన ఫలితాలు ఈ థెర పీతో సాధ్యమయ్యాయని తెలిపారు. భారత్, అమె రికా, మలేషియా నిపుణుల ఆధ్వర్యంలో 112 మంది రోగులపై నిర్వహించిన పరిశోధనలో క్యూఆర్ 678 నియో జుట్టు గ్రాఫ్ట్ లను రక్షించడంతో పాటు వేగంగా తిరిగి పెరుగుదల కలిగించిందని తేలిం దన్నారు. నిపుణుల ప్రకారం, రోగులు కేవలం జు ట్టు తిరిగి పెరుగుదలనే కాకుండా, వేగవంతమైన కోలుకోవడం, విశ్వాసం పెరగడం, పునర్ వైద్యాల అవసరం తగ్గడం వంటి ప్రయోజనాలు పొందుతు న్నారని తెలిపారు. ప్రస్తుతం క్యూఆర్ 678 నియో 10 కిపైగా దేశాలలో అందుబాటులో ఉందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 4 బిలియన్ డాలర్ల విలువైన హెయిర్ రీస్టోరేషన్ మార్కెట్లో ఇది కొత్త గ్లోబల్ ప్రమాణంగా అవతరించనుందని నిపుణులు వేస్తున్నారని తెలిపారు.

## బిఆర్ఎస్ నేత సిద్ధికి దాడి చేయడం హేయమైన చర్య

**నిజాంపేట్ సెప్టెంబర్ 9(జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో కబ్జాలకు కొదువ లేదు – రౌడీయిజానికి అడ్డులేదని . మొన్న రాత్రి వినా యక నిమర్జనం వీక్షిస్తున్న బైక్ పార్కింగ్ సందర్భంగా ఎమ్మెల్యేకు అత్యంత సన్నిహితుడైన బీఆర్ఎస్ నేత సిద్ధికి దాడి చేయడం, మహేష్ అనే వ్యక్తిని గాయపరచడం, అడ్డుకోబోయిన న్యాయవాది సురేష్‌పై కూడా దాడి చేయ డం అత్యంత దుర్మార్గమైన చర్య అని దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని గణేష్ ఉత్సవ కమిటీ కో– కన్వీనర్ ఆకుల సతీష్ తెలిపారు. ఆలస్యంగా వెలుగులోకివచ్చిన ఈ సంఘటన మీడియాకు రెండు రోజుల పాటు చేరకుండా పెద్ద జాగ్రత్తలు తీసుకోవడం మరింత అనుమానం కలిగిస్తోందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా, ప్రభుత్వ యంత్రాంగం బీఆర్ఎస్ నేతలకు అండగా నిలబడటం హిందువులపై ప్రత్యక్ష దాడిగా మేము భావిస్తున్నాం. అటువంటి వారిపై తప్పనిసరిగా కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించి డిమాండ్ కఠినంగా శిక్షించాల అని డిమాండ్ చేశారు. దాడికి పాల్పడిన సిద్ధికి ఎవరు? ఎమ్మెల్యేకు అత్యంత సన్నిహితుడు బీఆర్ఎస్ నేత – వెంటనే కఠిన శిక్ష విధిం చాలని. లేకపోతే కుత్బుల్లాపూర్ హిందూ ప్రజలు ప్రజలందరూ సంఘటితంగా పోరాడుతామని తెలిపారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ



**శామీర్ పేట (జనంసాక్షి):** శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద జగిత్యాల జిల్లా కోరుట్ల వాస్తవ్యులు కీ. శే. మిర్యాల కిషన్ రావు జ్ఞాపకార్థం ఆయన భార్య మిర్యాల నీరజ, కుమారులు రామ్మోహన్ రావు – కీర్తి దంపతులు, ప్రవీణ్ రావు– ప్రభ దంపతులు, వెంకటేశ్వరరావు– ఉమా దంపతులు, మనుమలు అశ్విత్ రావు, రామ్ అంకితరావు, కుటుంబ సభ్యులు అన్నదానం చేపట్టారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మా జీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్పల్లి సెప్టెంబర్ 09 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల పరిధిలోని జంషీద్ పూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ ముస్తాక్ (47) మంగ ళవారం ఉదయం మృతి చెందారు. ఆయన మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని పలువురు రాజకీయ నాయకులు ఆర్థిక సహాయాలను అందించారు. వారికుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్కేఆర్ ట్రస్ట్ చైర్మన్, జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ కొండల్ రెడ్డి 5 వేలు, జంషీద్ పూర్ మాజీ సర్పంచ్ నూరుద్దీన్ 5 వేలు, మాజీ ఉపసర్పంచ్ చంద్రయ్య 2 వేలు రూపాయల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు మహమ్మద్ నసీరోద్దీన్, జంషీద్ పూర్ గ్రామ స్థానిక గ్రామ కాంగ్రెస్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ మహమ్మద్ ఆరిఫ్ అహ్మద్, మహమ్మద్, నిజాముద్దీన్, మ్యాతరి నర్సింలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ బోర్డు అధికారులకు సిపిఎం ఆధ్వర్యంలో వినతిపత్రం



**హయత్ నగర్, సెప్టెంబర్ 09 (జనంసాక్షి) :** నూతనంగా ఇల్లు నిర్మాణం చేసుకొని కొత్త వాటర్ కనెక్షన్ తీసుకుంటే వారికి అధిక బిల్లు వేసి వినియోగదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని సిపిఎం రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు కీసరి నర్సిరెడ్డి అన్నారు. వాటర్ బోర్డ్ సిబ్బంది అక్రమంగా వసూలు చేస్తున్న బిల్లును అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. హయత్ నగర్ డివిజన్ పరిధిలోని హయత్ నగర్ డిపో పక్కన గల శ్రీనివాస్ కాలనీలో నూతనంగా తీసుకున్న వాటర్ కనెక్షన్ వినియోగదారులపై అక్రమ వసూలు చేస్తున్నారని 600 బిల్లుకు గాను 1800, నుండి 2000 వరకు నెల నెల వసూలు చేస్తున్నారు. వాటర్ బిల్లు ఒక్కొక్కరికి 1700 రూపాయల నుండి 2000 రూపాయల వరకు బిల్లులు వేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే మీటర్లను పరిశీలించి, లోపాలను సరిచేసి, వినియోగదారుల పైన అదనంగా విధించే ఛార్జీలను తగ్గించాలని వారు కోరారు. గతంలో వాటర్ బోర్డు సిబ్బందికి విన్నవించుకోగా వాళ్ళు ఎలాంటి చర్య తీసుకోలేదని వారు చెప్పారు. వాటర్ బోర్డు అధికారులు అధిక బిల్లుల కారణాలేమిటో? బిల్లులు తగ్గే విధంగా చర్య తీసుకోవాలని సిపిఎం పార్టీ తరఫున వినతి పత్రం ఇచ్చారు. ఈ సమస్యను పరిశీలించి పరిష్కరిస్తామని వాటర్ బోర్డు అధికారులు హామీ హామీ ఇచ్చారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులు పబ్బ సత్యనారాయణ, మూషయం నరహరి, గంగుల శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మహిళా సంఘాల సభ్యురాలు అక్షరాసులుగా తీర్చిదడమే ఉల్లాస్ లక్ష్యం

**– కొడంగల్ ,ఏపీఎం గోపాల్**



**కొడంగల్ ,సెప్టెంబర్ 09 (జనంసాక్షి):** కోడంగల్ పట్టణ కేంద్రంలో ఉల్లాస్ ప్రోగ్రామ్ లో భాగంగా కొడంగల్ బాలికల పాఠశాలలో వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. మార్గదర్శిని, అక్షర వికాసం, బుక్స్ పై క్షుణ్ణంగా వివరించి చెప్పటం జరిగింది,ప్రతి గ్రామంలో మహిళా సంఘాల సభ్యులకు 10 మందికి ఒకరు చొప్పున ఒక వాలంటరీగా పెట్టి వారిద్వారా చదువు చెప్పటం జరుగుతుంది తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో ఎంఈఓ, రామ్ రెడ్డి, ఏపీఎం గోపాల్ , వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు , సీసీలు ,వివోఏ లు పాల్గొన్నారు.

# పుట్టుక, చావులు కాకుండా బతుకంతా తెలంగాణ కోసమే ఉద్యమించిన మహనీయుడు

- తెలుగు శాఖ సహాయ ఆచార్యులు, కవి ,రచయిత, గాయకులు డాక్టర్ చింతల రాకేశ్ భవాని
- ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి



**కొడంగల్, సెప్టెంబర్ 09(జనంసాక్షి):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొడంగల్‌లో ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని తెలుగు అధ్యయన శాఖ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నం తెలుగు శాఖ సహాయ ఆచార్యులు, కవి ,రచయిత, గాయకులు డాక్టర్ చింతల రాకేశ్ భవాని హాజరై "ప్రజాకవి కాళోజి నారాయణరావు జీవిత ప్రస్థానం, సాహిత్యం మరియు తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి " అను అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా డాక్టర్ చింతల రాకేశ్ భవాని మాట్లాడుతూ పుట్టుక, చావులు కాకుండా బతుకంతా తెలంగాణ కోసమే ఉద్యమించిన మహనీయుడు, సామాజిక సమస్యలే తన సమస్యగా భావించి, ప్రజా సమస్యలపై ధిక్కార స్వరం విన్పించిన అసలు సిసలైన తెలంగాణ వాది కాళోజీ అని కొనియాడారు. తెలంగాణ భాషకు కాళోజీ చేసిన సేవల్ని వివరించారు. కాళోజి కవితలను,పాటలను గానం చేసి అందరినీ అలరించారు. విద్యార్థులు కాళోజీ స్ఫూర్తితో తెలంగాణ అభివృద్ధికి పాటుపడాలని కోరారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి శ్రీనివాస్ రెడ్డి అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది డాక్టర్ చింతల రాకేశ్ భవానిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ఐక్యుఏసి కోఆర్డినేటర్ టి రాంబాబు, న్యాక్ కోఆర్డినేటర్ ఆర్ శ్రీనివాస్ తెలుగు అధ్యాపకులు బంటు నర్సిములు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# ఘనంగా తెలంగాణా భాషాదినోత్సవ వేడుకలు



**మల్కాజిగిరి,సెప్టెంబర్9(జనంసాక్షి):** మల్కాజి గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజాకవి కాళోజి నారాయణరావు 111వ జయంతి వేడుకలు తెలుగు విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా ప్రముఖ పరిశోధకుడు డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తల్లి కన్నడ, తండ్రి మరాఠీ అయినప్పటికీ కాళోజి అసలైన తెలంగాణ వాది అని పేర్కొన్నారు. నిజాం వ్యతిరేక పోరాటంలో కాళో జి ధైర్యసాహసాలు ప్రత్యేకమని, తాను నిర్వహి ంచే సభను దుండగులు కాల్చివేసిన మరుసటి రోజే అదే ప్రదేశంలో సభను నిర్వహించగలిగిన నాయకత్వం ఆయనదేనని వివరించారు.నిజాం రాజ్యాన్ని ఎదిరించి, రెండు సార్లు జైలుకెళ్లిన ఘనత కాళోజిదేనని గుర్తుచేశా రు. విద్యార్థులు ఎల్లప్పుడూ జ్ఞానసంపాదనలో ముందుండాలని సూచించారు.కళాశాల ఇం చార్జ్ ప్రిన్సిపాల్ డా. అడవి రాజు మాట్లాడుతూ, అన్యాయాన్ని ఎదిరి ంచిన వాడే నా ఆరాధ్యుడు అని పేర్కొన్నారు. ఇలాంటి స్ఫూర్తిదాయకమైన కార్యక్రమాలను తరచూ నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అకడమిక్ కో ఆర్డినే టర్ గుణాకర్, ఐక్యూ ఎసి కో ఆర్డినేటర్ డాక్టర్ రాజేశ్ కుమార్, అధ్యా పకులు స్వాతి, డాక్టర్ లలిత,డాక్టర్ హరిత, డాక్టర్ అహల్య, డాక్టర్ వెంకట్ రెడ్డి, డాక్టర్ వినోద్ బాబు, మల్లిక, డాక్టర్ జగన్, డాక్టర్ యాదగిరి, డాక్టర్ ప్రదీప్ ఇతర అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- పంట పొలాల్లో పనులు మానుకుని ఎరువులు కోసం తిరగాల్సిన దుస్థితి
- మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



**తాండూరు సెప్టెంబర్ 9(జనంసాక్షి):** రైతులకు యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ అవసరాలకు యూరియా సరఫరాలో రేవంత్ సర్కార్ ఫెయిల్..! రైతు సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి ఎండగడతామన్నారు.గత పది సంవత్సరాలలో ఏనాడు రోడ్డు ఎక్కని రైతులను నేడు రోడ్డు పైకి తెచ్చిన ఘనత రేవంత్ రెడ్డిదేనన్నారు.50 సార్లు ఢిల్లీకి వెళ్లి, 50 యూరియా బస్తాలను కూడా తీసుకరాలేదని విమర్శించారు.కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఎరువుల కొరత రాకుండా చర్యలు తీసుకున్నా మని గుర్తు చేశారు.రైతుల ఆందోళనలు పట్టించుకోని ప్రభుత్వానికి సరైన సమయంలో తగిన బుద్ధి చెప్తామన్నారు.యూరియా కోసం బీజేపీ నాయకులు మాట్లాడకపోవడం శోచనీయ మన్నారు. రుణమాఫీ కాక, రైతు భరోసా అందక ఇబ్బంది పడుతున్న రైతులు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైన స్పందించాలన్నారు. రైతులకు తక్షణమే అవసరమైన యూరియా అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగ అభివృద్ధికి కృషి

- వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి
- మండల స్థాయి ఉపాధ్యాయులకు సన్మానం





**బొంరాస్ పేట,సెప్టెంబర్ 9 (జనంసాక్షి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తున్నాడని వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రం ఆవరణంలో మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన పది మంది ఉపాధ్యాయులు అమూల్య,విజయలక్ష్మి,భవాని, శ్రీదేవి,స్రవంతి, రజిత, ఆనంద్, సురేష్,అలీముద్దీన్,శంకరయ్యను శాలువా,పూలమాలతో సన్మానించి మెమొంటోను అందజేశారు.ఈ సందర్భంగా రాజేష్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపైన ఉందన్నారు.తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయులదే గురుతర బాధ్యత అని, ప్రతి ఒక్కరూ ఉపాధ్యాయులను గౌరవించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి,మండల విద్యాధికారి హరిలాల్,రాష్ట్ర ఉపాధి హామీ కౌన్సిల్ సభ్యులు నర్సింలు గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేష్,పీఆర్టియు మండల అధ్యక్షుడు అనిల్ కుమార్,తపస్ జిల్లా ఉపాధ్యక్షుడు బాకారం మల్లయ్య,మండల ప్రధాన కార్యదర్శి బాకారాం చంద్రశేఖర్, టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు గౌరారం గోపాల్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాల్గొన్నారు.

# క్వార్ట్ జ్ సర్ఫేస్ బ్రాండ్ స్పెక్ట్ర తెలంగాణలో విస్తరణ

- స్పెక్ట్ర ఖ్వార్ట్ జ్ సర్ఫేస్ వ్యవస్థాపకుడు అంకిత్ జైన్

**ఖైరతాబాద్, సెప్టెంబర్ 09 (జనంసాక్షి) :** భారత దేశపు ప్రముఖ లగ్జరీ క్వార్ట్ జ్ బ్రాండ్ స్పెక్ట్ర ఖ్వార్ట్ జ్ సర్ఫేస్(ఏఆర్ ఎల్ గ్రూప్ ద్వారా), తెలంగాణలో తన వృద్ధిని వేగవంతం చేస్తున్నట్లు స్పెక్ట్ర ఖ్వార్ట్ జ్ సర్ఫేస్ వ్యవస్థాపకుడు అంకిత్ జైన్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాబోయే 12 నెలల్లో కంపెనీ రెవెన్యూలో దాదాపు 8-10 శాతం తెలం గాణ నుంచి రావచ్చని అంచనా అన్నారు. ఈ సంవత్సరం రూ.200 కోట్ల టాప్‌లైన్ సాధించే దిశ గా ఉన్న స్పెక్ట్రకి, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఐటీ పరిశ్రమ, రెసిడెన్షియల్ డెవల ప్‌మెంట్ కార ణంగా హైదరాబాద్ సహజమైన విస్తరణ కేంద్రంగా ఎదిగిం దన్నారు. ప్రీమియం హౌసింగ్, మోడరన్ కిచెన్స్, బాత్రూమ్స్, కమర్షియల్ ఇంటీరియర్స్ పట్ల పెరుగుతున్న ఆసక్తి, స్పెక్ట్ర భవిష్యత్ దృష్టిలో హైదరాబాద్‌ను కీలకంగా నిలిపిందన్నారు. ఈ విస్తరణలో భాగంగా స్పెక్ట్ర హైదరాబాద్‌లో జరిగిన డిజైన్ డెమోక్రసీ 2025 లో పాస్టల్ పాయిస్ అనే భారత దేశపు తొలి పాస్టెల్ క్వార్ట్ జ్ కలెక్షన్‌ను ఆవిష్కరించిందని అన్నారు. ఆధునిక భారతీయ ఇంటీరియర్స్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని, గ్లోబల్ డిజైన్ సెన్సిబిలిటీస్‌తో కలిపి నాలుగు ప్రత్యేకమైన షేడ్స్‌తో ఈ కలెక్షన్ రూపొందించ బడిందన్నారు. స్పెక్ట్ర లక్ష్యం, డ్యూరబిలిటీతో పాటు ఆధునిక శైలిని కలిగిన క్వార్ట్ జ్ సర్ఫేస్ లను ఇళ్లకు, కమర్షియల్ స్పేస్‌లకు అందించడం అనే విషయాన్ని ఇది హైలైట్ చేస్తుందన్నారు. తెలంగా ణలో తన ఉనికిని మరింత బలోపేతం చేసుకోవ డానికి స్పెక్ట్ర రాష్ట్రంలో ఓమ్నీ చానల్ వృద్ధి వ్యూ హాన్ని అమలు చేస్తోందన్నారు. ఇందులో రీజినల్ ఎగ్జిబిషన్స్, థియేటర్ ప్రమోషన్స్, డిస్ట్రిబ్యూ టర్లతో ఆధునిక డిస్ప్లే సెంటర్లు, ప్రముఖ ఆర్కి టెక్ట్స్‌తో అవుట్‌రీచ్ ప్రోగ్రామ్స్ ఉన్నాయన్నారు. అదనంగా హైదరాబాద్‌లో తన ఫ్లాగ్‌షిప్ పికిల్ బాల్ టోర్నమెంట్ నిర్వహించడం, అలాగే సాంప్ర దాయ భారతీయ వంటకాలను వేడుక చేసుకునే 'రెసిపీస్ క్యాస్ట్ ఇన్ స్టోన్' కల్చరల్ క్యాంపైన్ యొక్క హైదరాబాద్ ఎడిషన్‌ను ప్రవేశపెట్టే ప్రణాళిక కూడా ఉందన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు

- ప్రజా కవి కాళోజి సేవలు మరువలేనివి
- చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశం



**చేవెళ్ల, సెప్టెంబర్ 09 (జనంసాక్షి):** ప్రజా కవి కాళోజీ నారాయణరావు మహోన్నత వ్యక్తి అని ఆయన చేసిన సేవలు మరువలేనివని చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశం అన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ కేంద్రం లోని మున్సిపల్ కార్యాలయంలో కాళోజీ నారాయ ణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ...తెలంగాణ భాష సంరక్షణకు కాళోజీ కృషి చేశారని కొనియాడారు. కాళోజీ తెలుగు భాష, ప్రజల అవసరాల కోసం పాటుపడిన వ్యక్తి అని తన కవితలు, రచనల ద్వారా ప్రజల్లో స్ఫూర్తిని నింపారని అన్నారు. ఎక్కడ అన్యాయం జరిగిన దానికి వ్యతిరేకంగా గొంతెత్తిన వ్యక్తి అని, ప్రజల కోసం తన జీవితాన్ని దారపోయిన మహోన్నతుడు కాళోజీ నారాయణరావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాఘవేందర్, యాదయ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# భారతీయ కిసాన్ సంగ్ జెండా

**భారతీయ కిసాన్ సంగ్ అధ్యక్షులు మోర గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.**



**మొయినాబాద్ సెప్టెంబర్ 09 (జనంసాక్షి):** మొయినాబాద్ మండల మంగళ వారం నాడుపరిధిలోని మురుచుడగూడ కాసిం బోలి అండాపూర్ వెంకటా పూర్ సాకలిగూడ సజ్జనపల్లి నక్కలపల్లి గ్రామంలో భారతీయ కిసాన్ సాంగ్ అధ్యక్షుల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామ మాధవ్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ కిసాన్ సంగ్ విధి విధానాలను రైతులకు వివరించారు. అలాగే అధిక వర్షపాతంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, ఫసల్ బీమా అందించాలని, పంటలకు లాభసాటి ధరను అంది ంచాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా భారతీయ కిసాన్ సంగ్ జెండా ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. జాతి గోవులను పోషిస్తున్నటువంటి రైతు దంపతులను సిహెచ్. నరసింహారెడ్డి, కే.యాదయ్య, సిహెచ్ లక్ష్మయ్య, కే.ప్రకాష్ గౌడ్, భారతి కిసాన్ సంగ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి సిహెచ్.లక్ష్మయ్య, మురళి, గ్రామ రైతులు, పెద్దలు కే.కృష్ణ, సిహెచ్. నరసింహారెడ్డి, కే.యాదయ్య, సిహెచ్. లక్ష్మ య్య, కె ప్రకాష్ గౌడ్, అనంతరెడ్డి,నరసింహారెడ్డి, సిహెచ్. నవీన్, రవి, కే.సత్త య్య, బి.మహేందర్ రెడ్డి, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నిమ్స్ హాస్పిటల్లో ఘనంగా ప్రజాకవి కాళోజి జయంతి

**నివాళులర్పించిన డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ నగరి బీరప్ప**



**ఖైరతాబాద్, సెప్టెంబర్ 09 (జనంసాక్షి) :** నిమ్స్ హాస్పిటల్లో మంగళవారం ప్రజాకవి కాళోజి నారా యణరావు 111వ జయంతిని ఘనంగా నిర్వహిం చా రు. లర్నింగ్ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమం లో డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప, డీన్ ప్రొఫెసర్ లిజా రాజశేఖర్, మెడికల్ సూపరింటెండెంట్ ప్రొ. నిమ్మ సత్యనారాయణ, కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భం గా నగరి బీరప్ప మాట్లాడుతూ ప్రజాకవి కాళోజి రచనలు, ఆలోచ నలు సమాజానికి మార్గదర్శక మని, ఆయన సిద్ధాంతాలు బావి తరానికి ప్రేరణ నిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డా.కృష్ణారెడ్డి, ఎగ్జిక్యూ టివ్ రిజిస్ట్రార్ శాంతివీర్,అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. రాకేష్, మీడియా రిలేషన్ ఆఫీసర్ సత్యగౌడ్, ఫైనాన్స్ కంట్రోలర్ మోహన్, అసిస్టెంట్ రిజిస్ట్రార్స్ సుజాత, దయాకర్, ఉమేష్, ఉద్యోగ సంఘ నాయ కులు భరత్ భూషణ్, శ్రీనివాస్ రావు, శైలజ జ్యోతి, జలజా, కిజియా, రాధికా, నర్సింగ్ కాలేజ్ ప్రిన్సి పాల్ శైలజ, వైద్యసిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# బ్లూ క్రాస్ సొసైటీ సౌజన్యంతో ఉచిత వ్యాక్సినేషన్ నిర్వహణ



**నిజాంపేట్ సెప్టెంబర్ 9 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండి గల్ మున్సిపాలిటీ నందు 100 రోజుల ప్రణాళికలో భాగంగా, మంగళవారం బ్లూ క్రాస్ సొసైటీ వారి భాగస్వామ్యంతో వీధి కుక్కలకు , పెంపుడు కుక్కలకు ఉచిత వ్యాక్సినేషన్ డ్రైవ్ , దుండిగల్ వార్డ్ ఆఫీస్ నందు క్యాంపు నిర్వహిం చినారు, దుండిగల్ మున్సిపాలిటీ లోని అన్ని వార్డుల యందు స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ఒక్క రోజే 264 వీధి కుక్కలకు పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ వేయించడం జరిగింది, అలాగే 21 వీధి కుక్కలను స్టెరైజే షన్ ఆపరేషన్ కోసం ఏబిసి సెంటర్ కు పంపించడం జరిగింది, ఇప్పటి వరకు మున్సిపాలిటీలో 2159 కుక్కలకు స్టెరైజేషన్ యాంటీ రేబిస్ టీకాలు వేయించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంక టేశ్వర్ నాయక్ , బ్లూ క్రాస్ సొసైటీ షెల్టర్ డైరెక్టర్ ఆర్ఎస్ కె కుమారి , దుందిగల్ వెటర్నరీ డాక్టర్ శైలజ , ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సాత్విక్, మున్సి పల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి ఆర్థిక సహాయం



**మర్పల్లి సెప్టెంబర్ 09 (జనంసాక్షి):** మండల పరిధిలోని దామస్తాపూర్ గ్రా మానికి చెందిన బోయిని శ్రీనివాస్, జంషీద్ పూర్ గ్రామానికి చెందిన మహ మ్మద్ ముస్తాక్ మృతి చెందారు. వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలి యజేసి మర్పల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి అంత్య క్రియల నిమిత్తం వారి కుటుంబాలకు 5 వేల రూపాయల సహాయాన్ని మంగ ళవారం పంపాడు. వారు పంపిన నగదును గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయ కులు నగదును కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దామ స్తాపూర్ మాజీ సర్పంచ్ కల్లెం జైపాల్ రెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్షులు ఎల్లారెడ్డి, శివకుమార్ యాదవ్, అశోక్ రెడ్డి ఎల్లప్ప, గోపాల్, మాణిక్యం, లాలప్ప, ఎండీ సళ్ళు, బానోత్ రాము, శ్రీకాంత్, జంషీద్ పూర్ మాజీ ఉపసర్పంచ్ ప్రభు యాదవ్, నరేష్ యాదవ్, గొల్ల కిష్టన్న, మహమ్మద్ సర్దార్, పాల్గొన్నారు.

# గౌతమ్ నగర్ రైల్వే గేట్ ఆర్యుబి

## నిర్మాణానికి చర్యలు



**మల్కాజిగిరి,సెప్టెంబర్ 9(జనంసాక్షి):** దశాబ్ద కాలంగా పెండింగ్ లో ఉన్న రైల్వే గేట్ సమస్య ఎట్టకేలకు పరిష్కారం కానుంది. మంగళవారం రైల్వే మరి యు ప్రాజెక్ట్ జలమండలి, విద్యుత్, జిహెచ్ఎంసి అధికారులు గౌతమ్ నగర్ రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. దశాబ్ద కాలంగా పెండింగ్‌లో ఉన్న రైల్వే గేట్ సమస్య పరిష్కారం అవుతుండడంతో ప్రయాణికులు గౌతంనగర్ డివిజన్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.